చిన్నారిలోకం

గేయకథ:

అల్పున కధికారము ...?

రచన: ఆర్. సి. మల్లేశ్వర్

మాధవపురమున - మాజన పేరున
ఊరుకానుకొని - చెరువొకటుండెను
బానబాలమున - పర్వ ముండెయి
పురిరీతముగా - శంకల పారను
చెరువు నిండియూ - పెరుగుచుండెను
పరను కప్పులు - చెరువు నిండుగా
కరువు తీర్చుకొన - పురమునుండెను

కప్పలు కుప్పలో - తప్పలు జిద్దీ,
ఉప్పుగ మెలగగ - నొప్పుగ నొకనిని
చేయగ కలసిరి ఏ చెరువు గట్టునా
కప్పుల రాజ్యము - కాపాడగనూ
గద్దెను కూర్చొను - పెద్దలు ఎకరని
విపరీతముగా - పాదములాడిరి
ముదుసలి కప్పిటు - పుడివెను చప్పున,
"పెత్తన మొకరికి - ఉత్తుమ మనకిక
దిక్కుమాలి కడకే - చేక్కుతు డెద్దము,
చక్కని యోజన - ఒక్కటి చెప్పెద
మనలో మనమే - కలసి మెలసి
పాలన జేసిన - చీలికలుండవు
కల్గును సఖ్యము - మెలగు, మిలాగ"
"మనలో పెద్దలు - మనివారైనా
మాటా, మంతి - మనవూ, మర్మం
మరుగుదలకి - కనిపించినచో
కొత్తవారిదీ - పెత్తముంటే
గొరక భావము - పెరుగును చాలా
భీతి, భయమూ, నీతీ, న్యాయము
కల్గి మనవూ - మెల్లుచు నుండుము,
కావున మనకూ - కొంగన్లు రాజుగ
కోరుకొందమని - కప్పొకటనెనూ"
చేపలు కోసము - తపముజేసెడి
జాలరిగను రాజుగ - కోరుకొన్నచో
కష్టము మ్రుచ్చిన - కాకుగలేని "
దుర్గులపైనా - కొంగజాలుని
కద్దని ఒకపరి - పెద్దగ పలికెను
గట్టున చేరిన - కప్పలన్నియును

అంగట్టుదగ్గట్టుకు - చిన్నగవచ్చిన
కప్పొక వింతగ - చెప్పుక వచ్చెను
"భీతి, భయమూ - నీతీ న్యాయము
కల్గి మనమూ - మెల్గగ తలెనన
పర్వము జూచిన - శత్రువు మనకూ
భయమూ, భీతి - రెండూ కల్గి
మనపైకొచ్చిన - మనవు నైనా
కనిపెట్టియును - కాటును జేసి
పాము మనకూ - పెద్దగవుంటే
ఏమీ బాధలు - ఎరుగక మనమూ
హాయిగ నుందుము - అలా చిందనె"

కప్ప చెప్పినది - నిజమని తలచిరి
పామును పెద్దగ - చేయగ నెంచిరి
వేగమె కొందరు - ఎగురుచు వెళ్లి
సర్ప రాజుకూ - చెప్పి కొన్నయూ
చేసిన నిర్ణయ - మాత్రము నంతా
కప్పల కోరిక - నొప్పియు పామూ
చెప్పెను తానూ - తప్పదు మరకూ
"చెరువులో నే నెటు-చేరుయుందునూ
అచ్చట యుండిన - ఆహారము మరి
ఇవి జాకిచ్చుట - ఒప్పుకొన్నచో
కల్గువు నేనిక - ఎచ్చటికైనా"
కాన్నది పామూ - ఆనందముతో
తెలివిలేకనూ - పత్కెను కప్పలు
"పాలనజేసే - రాజుకు మేము
ఆలనజేసే - వారము కామా ?
దూలము ఒక్కటి - దెచ్చెదమటకు
ఉండుము అందున - తిండిని మేమే
పెట్టెద"మనిరి

కప్పల కోరిక - తీర్చగ పామూ
చెరువుకు జేరి - దూలము నుండెను
కొద్ది రోజులకు - కొత్తకాననము
కాసించెను ఆ - సర్పరాజము
"రోజూ తిండికి - రాజుగారికి
కప్ప ఒక్కటి ఏ తప్పకరావలె"
అన్నటు వంటిది - అతులు పరచెను
రోజుకొక్క పామ్ - రాజుగారికి
ఆహారంగా - ఆహుతికాగా
చెరువులో కప్పలు - తరుగుచుండెను
కప్పలకిదియొక - తిప్పలారెయను
కాము జేసినది - ప్రాణహాని యని
చింతించెను ఆ - కప్పలు చాలా !
ముసలి కప్పనె, - "మోసపోతిరా ?
నాదు మాటలు - నమ్మక పోతిరి
తగనిపాలికి - దొరతనమిస్తే
తనకే చేటని' - తెలుసుకొమ్మనె "

తొటిమండలు

పాపల్లారా! రారండీ!

రచన రామచంద్రరావు

పాపల్లారా రారండీ
రేపటిలోకం మీదండీ
ఆటలు చక్కగ ఆడండీ
ఆరోగ్యంగా ఉండండీ
పాటలు కమ్మగ పాడండీ
పరమానందం పొందండీ
చదువులు చక్కగ చదవండీ
విజ్ఞానము పెంపొందించండీ
పరులకు సాయం చేయండీ
సౌఖ్యం జగతిలో నింపండీ
అజ్ఞానపు చీకటి బాపండీ
విజ్ఞానపు వెలుగులనింపండీ
సమతకు స్వాగత మివ్వండీ
శాంతికి వారిత్తు లెత్తండీ
పాపల్లారా రారండీ
రేపటిలోకం మీదండీ
రేపటిలోకం మీదండీ
మీలోకం మీ రేలండీ!

కృష్ణానది వరదలు

ఫిలిం డివిజన్ కామేరామన్ కృష్ణా నది వరదలను ఫొటో తీశారు బందరు నుండి పెదప్రాంతాన్ని పూడ్చు తీశారు

పిట్ట కథ

నక్క - నెమలి

రచన "అడ్డుమిల్లి"

ఒకప్పుడు ఒక నక్క ఒక ఆడ నెమలి మంచిజతగా వున్నాయి ప్రతి నిత్యం ఆహారాన్ని కలిసే భుజించేవి భోజనాలయ్యాక యిద్దరూ తీరిగ్గా ఒక చోట కూర్చొని కబుర్లు చెప్పుకొనేవి

ఇట్లా జరుగుతుండగా ఒక రోజున ఆడ నెమలికి నిగనిగలాడే రెగిపళ్ళు లభించాయి భోజనానికి నక్కకు మాంసపు బలిష్టమైన మేకపిల్ల దొరికింది కాబట్టి ఇవ్వాళ్ళ ఆ రెండూ బ్రహ్మాండంగా సంతోషపడ్డాయి.

భోజనాలు పూర్తయినాక ఆడ నెమలి గంభీరంగా లేచి నేలనూతి, రెగిగింజ లన్నిరకాల ఒక కమనలో జాగ్రత్తగా విత్తనాలుగా నాటింది

"రేగిపళ్లు తిన్నాక ఇలా చేయటం కాలవాటు" అనుచించి స్పష్టిగా తాను చేసేది మంచిపని నమ్మకంతో అన్నది ఆడ నెమలి "నా తల్లి చాలా మంచిది ఈ మంచి అలవాట్లు ఆమె నాకు నేర్పింది ఆమె చనిపోయినా ఆమె నేర్పిన మంచి అలవాట్లు చావలేదు! ఇప్పుడీ విత్తనాలు చెట్లుగా మారతాయి. ఈ పళ్లు ఒక్కరోజు దొరక్కపోతే నేనుండలేను అటువంటి పళ్ళే ఈచెట్లకు కాస్తాయి అంతేగాదు, అనేక నెమళ్ళ ఆకలితీరుస్తాయి!"

ఈ మాటలు విన్నప్పటికి నక్కకూ ఆశ పుట్టింది నవ్వుతూ అంది "అవునవును! ఆ కారణంగానే నేనూ రెప్పుడూ జామకాయలను పాతుతూంటాను!" అని అది కూడా చాలా జాగ్రత్తగా నటిస్తూ ఒక చిన్న గొయ్యి తీసి, అందులో ఆ జామకాయలను పాతి పెట్టింది

ఆ రోజునుంచీ ఆ మిత్రులిద్దరూ ప్రతిరోజూ ఆక్కడికొచ్చి, వాళ్ళ వాళ్ళ తోటలను తలకిస్తూండే వారు కొన్ని రోజులకు రేగి విత్తులు మొలచు చీల్చుకొని చిగుళ్ళతో పైకి వచ్చాయి గాని జామకాయ మాత్రం ఆజా పజా లేదు!

"జామకాయ మొలకపడానికి చాలా కాలం పడుతుంది!" అన్నది నక్క, పరాశ్చర్యం జరిగిందని తెలుసుకొని తనను తాను సమర్థించుకోవటం మొదలెడి ధైర్యంతో

"ప్రియమైన మిత్రమా! నీ విమర్శనం కాకి మొదటే తెలుసు!" అన్నది ఆడ నెమలి ఆదరంగా

కొంతకాలానికి చెట్లు పెరిగి, పెద్దదై కాయలు కాసింది అని పండి, చాలా గానే ఆడ నెమలి ఆ చెట్టు క్రిందనే కూర్చుని తింటోంది తృప్తిగా.

పాపం! నక్కకు ఆరోజున ఆహారం దొరకలేదు ఆకలితో, కోపంతో, ఆడ నెమలి కనుకుగుండా కూర్చొంది అప్పుడు ఆడ నెమలి ఆవేశంతో అన్నది, "హా! హా! ఎన్ని సంవత్సరాలకూ ఆ ముసలి బొమిక మొలిచే? అది నీకు ఆహారాన్ని చ్చేదెప్పుడు ఎట్లాంటి పంట పండి!"

నక్కకు కోపమెక్కువయింది అది గమనించకుండా ఆడనెమ అన్నది "విచారించకు మిత్రమా! పాపంచాలా ఆకలిగా వున్నట్లున్నావు అవున్నే - పంటపచ్చేముందు ఆకలిగా ఉండదా మరి? కాని, రేగిపళ్ళు తినలేవుగా!"

నక్కకు ఉడుకుమోతుతనం ఎక్కువయింది దాని విచారాన్ని దిగమింగు కోలేక పోయింది

"అవునవును! రేగిపళ్ళు తినటం దేరకాదుగాని, రేగిపండు తినేదాన్ని తింటాను!" అంటూనే ఆ నక్క ఆ ఆడ నెమలిపై పురికి దాన్ని చీల్చుకు తినివేసింది

(పంజాబ్ జానపద కథ)

చెకొస్లొవేకియాలోని కార్లవామ్‌లో జరిగిన అంతర్జాతీయచలనచిత్రోత్సవం

చలనచిత్రోత్సవంలో పాల్గొన్న భారతీయ చిత్రాలు చాల గౌరవాన్ని పొందాయి

భారత ఫిలిం డివిజనువారు నిర్మించిన భారత దర్శన్ (బుల్గానిన్ కృశ్చేవ్‌ల భారతయాత్ర) చాలా గౌరవాన్ని, ఆదరాన్ని పొందింది, బిమల్ రాయ్ నిర్మించిన జీవదారు కూడ ప్రేక్షకుల ఆదరాన్ని పొందింది

జపానీసు చిత్రం "మిడ్ జే జూర్క్-నెస్" అన్న చిత్రం (కలుగుర భూనీకోరులను గురించిన కథ) చాల గౌరవాన్ని పొందింది

ఫ్రెంచిచిత్రం "ప్రపంచపౌరులు" చాల ఆదరాన్ని పొందింది

ఇలవేలుపు 50 వ దినోత్సవం

పైచిత్రం అగ్రశ్రేణినోత్సవం బళ్ళారిలో ఏర్పాటుచేయటానికి డిస్ట్రిబ్యూటర్లు సన్నాహాలు చేస్తున్నారు

చిన్నకథ

"చప్రాసీ!"

శ్రీ పురాణం

వేసంకాలం. కడగా కుపులు కొడ్డు న్నా లెక్కచెయ్యకుండా 'మున్నా' విత్తరకూపులు తూర్పు గుడిశ తలుపును పడవోనుకుంటూ భూమి కద్దంపడివచ్చి రైలుకట్టమీద కెక్కి పట్టాలవెంబడి రొప్పుతూ నడుస్తున్నాడు

ఆ పిల్లవాడు రోజూ వచ్చేరైలూ పోయేరైలు, గూడ్సుబళ్ళూ వాటి కరకరాల కూతలు, బల్లలో తప్పకుండా పనిచేసే గార్డులూ - యింజను డ్రైవర్లూ కళాసీలు అందర్నీ గుర్తు పెట్టుకుంటున్నాడు

మళ్ళీ ప్రతిరోజూ తీసు ఏమా త్రం పెద్దవాడయినదీ అంచనా వేసుకుం టూనే వున్నాడు ఏ దీర అంచు మళ్ళో, తాడో తెచ్చి, ఛాతీ కొలుచుకుంటున్నాడు ఇంకా ఎంత పెద్దవాడయితేగాని 'మున్నా' నాఖరికి పనికిరాడో అలెక్క యాత్రస్తూ బాళ్ళ అమ్మ నెత్తీనోరూ మొత్తు కున్నా వాడికి తలకెక్కటంలేదు

'మున్నా'కు ప్రాణసమానమైన ఒక గుడ్డలమూట వుంది అందులో నీలం రంగు దళసరి కాన్వాసు పట్టీలు తీసి రోజుకు అధమం రెండు మూడు సార్లన్నా కాళ్లకు మట్టుకుని గుడిశలో ప్రదక్షిణాలుచేసి తనలో తాను నవ్వు కుంటూ వుంటాడు వాడికి రాము టమూ, చదవటమూ రానేరాదు రాయ గలగటం, చదవగలగట కూడేవి అందు కూటులో లేనేని కాని ఆలోచించు కోవటానికి కలలు గనటానికి ఏ అంతస్తులు అడ్డురావు 'మున్నా' ఆలోచనలు చాలా కాలం వాడికరకరాల దేవ్వల్లో బయటపడుతున్న కొద్దీ వాళ్ల అమ్మ కొంచెం అడ్డుపడుతూ- 'ఇప్పుడు కాదు, యింకా పెద్దవాడవు- యింకా బాగా, యింత ఛాతి బాగా పొడవు ఎదిగాక అప్పుడు' అని నచ్చచెప్పేది

'మున్నా'కు తను చప్పున చిటికెలో పెద్దవాడు కావాలనీ - అందుకు తల్లి ఎంతమాత్రం సహాయం చెయ్యకపోగా, ఏవో లేనిపోని సాకులుచెబ్తూ తన్ను వైపూంకి పోనివ్వటం లేదనీ లోపల కోపంగా వున్నమాట నిజం!, నీడిపోరు పడలేక చీకిపోయిన చెక్క పెట్టెలోంచి ఒక బట్టలమూట తీసి లైటు పారేస్తూ అంది

'ఒరే మున్నా! ఇది మీ నాన్న నాఖరీలో వుండేప్పుడు వేసుకు నే పగ్గాలుపనిచ్చిన డ్యూటీ గుడ్డలు - నువ్వు మీ నాన్నకుమల్లే 'ఛప్రాసీ' కావాలని గెంతగా కి పరికాదు ఇదుగో చూడు - దీనిలాగూ కోటూ కూడు ఖరిపోవాలి ఈ టోపీలూనీ బుర్ర మూరటాని కింకా కాలం పడ్తుంది కలలోగా వెర్రి మొర్రి వేషాలు వేయకు!'

'మున్నా' ఆ బట్టలమూటను పొంతం చేసుకున్నాడేగాని వాడి ఆసక్తి ఎంతమాత్రం చాకరేదు ఆ తళతళలాడే దళాలీబెల్టు - కాళ్లకు నీలిరంగు పట్టీలు, చారలతలపాగా, కోటు, తెల్ల కళ్ళలాగూ తొడుక్కుని ఎప్పుడు దొరల గదిబయట కిటమీద కూర్చుంటానా, ఎప్పుడు

గృహోన్ముఖం

(కత్తిరింపులు)

చెవుల్లో 'ట్రింగు' మని దొరల గంట మ్రోగగానే 'జీహుజ్!' అని లోపలికి పరుగెట్టి దొరలముందు నిలబడతానా, అప్పుడు ఎదురవీదు ?—పోపోనువ్వు నాచుదీను కొడుకువుకదూ- మీనాన్న చాలా మంచివాడు నువ్వుకూడా జాగ్రత్తగా పనిచేసుకో - అని నవ్వుతూ తన్ను అంతా పలకరిస్తారా, అని 'మున్నా' తహతహలాడిపోసాగాడు

'మున్నా' నాఖరీ గురించి ఎప్పుడు కలలుగనటం మొదలెట్టాడో పూహించటం కష్టం కాని ప్రాయం తెలిసి నప్పట్నుంచీ వాడు వాళ్ల అమ్మను ప్రశ్నలతో వేధించుకు తినటం మొదలెట్టాడు కష్టాలాలం ఎడతెరిపి లేకుండా కుండపోతగా ఆకాశం మీంచి నీళ్ళు దిమ్మరించేస్తున్నప్పుడును, పెద్ద రాక్షసి గాలి వీచి గుడిశ మూడి పోళ్ల తో గడగడా కదలాడి పోతున్నప్పుడును దిక్కు తెలియకుండా భయంతో తల్లి, వొడిలో 'మున్నా' తలదాచుకున్నప్పుడు ఆ కన్నీళ్ళతో తల్లి పెర్లజాను కుపేదుఃఖ ముయుగాథలు కట్టా కున్న ఆసక్తి ఆదుకుభాన్ని త్రవ్వుకోటంలో అమెపొందే పులకమనవ 'మున్నా'కు వొక్కడికి తెలుసు. ఆ మాటల్ని వినడం వాడికి అలవాటే అయినా అందులో ఎంత మాత్రం విసుగు పుట్టించేది కాదు.

తను పెద్దవాడయి తండ్రి రాముదీనులా 'చప్రాసీ' పనిచేసి కోల్పోయిన మహాసామ్రాజ్యాన్ని కైవసం చేసుకుని తల్లిని సుఖపెట్టాలనే నిశ్చయం కూడా వాడి మనస్సులో ఆజ్ఞాతంగా గూడుకట్టుకొని పోయింది

అప్పుడు మున్నా తల్లి భజనకీ దనలు పాడుకుంటూ వాన - గాలి భయం లేనటువంటి బొరియిల్లో వుంటుంది గోధుమపిండి విస్తారం యింట్లో వుండొచ్చు 'ఛా' పానీ కూడా తేదుముకో నళగరంలేకుండా వుండి తుకుంది అప్పుడు యీ యిల్లు చెదరి రంతేలే - చప్రాసీ రాముదీను కొడు దకుది- ఎరగవూ 'మున్నా' అంటారు వాడే? అని అంతా చెప్పుకుంటారు

ఈ బలమైన నిర్ణయాలు తేళ్ళు పాదుకొని 'మున్నా'లో వ్యాపించి వుండటంవలన వాడు వాళ్ల అమ్మతో అంట్లుపని - గిన్నెలు తోమటం కడగటంలాటి వ్యాపారాల జోలికి పోయేవాడు కాదు గోళీకాయలు, బిళ్ళాకర్రా, బచ్చాలు ఆడ్డం అంటే చాలా యిష్టం తతిమ్మా కాలం తూలుతూ రైలుకట్ట వెంబడిన పడి చాలా దూరంవరకూ తిరిగి తిరిగి వచ్చే పోయే బళ్లూ వాటి కూతలు మనుష్యుల్ని గుర్తు పెట్టుకోవడంలో సరి పోయేది

— కాని యింట్లో మున్నా తల్లి ఈక్కలు ముక్కలు చేసుకుని నీళ్ళు మోసి అంట్లు తోమి పూట గడవటం కోసం నిర్విరామంగా కష్టపడి చాకిరీ చేసి రోజుల్ని వెళ్లబుచ్చేది

తమకోసం తాము కష్టపడటంలో కన్నా యితరులకోసం బాధల్ని సహిస్తూ కష్టాల్ని సంతోషంగా స్వీకరించటంలో మానవులు దేవతల్ని అధిగమిస్తున్నారు అమే 'మున్నా' కోసం వాడి భవిష్యత్తుకోసం కష్టపడ్డానికి వెనుదీసులేదు తల్లి తమ తమ బిడ్డల మంచిచెడ్డలకోసం కాపత్రయపడ్డంలో అసహజమూ ఆశ్చర్యజనకమూ కాదగిన దేదీ లేదు

'రాముదీను' బడాఆఫీసులో చప్రాసీగా వుండేవాడు అతడిది బలిష్టమైన కాయం నమ్మకమైన జీవనం సాగించాడు చాలా కష్టం మీద సంతకం పెట్టడంతరూ నేర్చుకున్నాడు బంగళాల్లో పనిచేశాడు దొరల జీవనమంతా చూశాడు తన పూర్వీకులు వ్యవసాయం చేశారు ఫలసాయంమీద జీవనం చేసేవారు నాఖరీలో కాయకష్టం అలవాటు తప్పిపోయాక సెలవీతం మీద బ్రతకటం ఎంతో సుఖంగా వుండేది చాలాకాలం 'రాముదీను'కు పిల్లలు లేరు కలభధ్యోయే ఓ ట మున్నా దొరికాడు మున్నా తల్లి కళ్ళల్లో వత్తులేసుకుని పెంచుతుంది. రాముదీను తన కొడుకు చప్రాసీ కావాలని అంటూండేవాడు రాముదీను భార్యకు కూడా స్థిరమైన జీవనంమీద యేర్పడ్డ గురికుట వృత్తి మీద సరాదరణగా మారిపోవడంలో అసహజమేమీ లేదు

ఆ రోజుల్లో పాటకజనం గ్రామస్థుల్లో యీ మార్పు ప్రబలమైంది ప్రజలు పేతుల్లోని పనిముట్లను వదిలి వేయాలనీ వచ్చింది వృత్తుల్ని సాధ్యమైనంతవరకూ త్యజించారు.

గ్రామాల్లో వృత్తులు పనిపాటలు చేసుకు జీవించు పట్నాలకు వలసాయం చిత్తగించారు స్వయం సమృద్ధిగా వుండే గ్రామాలు క్రమంగా పట్నాల మీద ఆధారపడ్డం తప్పని సరైంది నాఖరీతయొక్క వ్యక్తి స్వయం పోషకతను బలిచేసుకుని ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేసేసి దేశాన్ని బలహీనపర్చటం జరిగింది ప్రజల రక్తశక్తి పౌరుష్యాలమీద నమ్మకాన్ని పోగొట్టుకున్నారు అందుచేత 'రాముదీను' చాకిరీ చెక్కుకొడాం పనిచేయటం చేసుకోకుండా పనుభరీలో తనను వెళ్లబుచ్చి ఆమ్మగార్నీ తన మున్నా'కు కూడా అభిలషించి నూచించి వున్నాడు

కాలం తిన్నగా ఎప్పుడూ గడవక్కు 'రాముదీను' రైల్వేలో చప్రాసీగా వుంటూ త్రాగటం, జూదం మరిగాడు స్నేహితుల బలిశాడు కుటుంబంకోసం మున్నా భవిష్యత్తు కోసం జాగ్రత్తపడ్డానికి మారుగా పేదాంతం మరిగాడు, భంగు తయారు చేయించేవాడు పెద్ద పెద్ద భజనలు జరిపించి భక్తుల్లో కలిసిపోయాడు మున్నా తల్లి అమాయకురాలు పసుపుల్ని మేపుకొని పాలు పెరుగూ పిడకల్ని చేసుకుంటూ 'రాముదీను' సంపాదనకు బేదోడు బాదోడుగా కాలంగుడాళ్ళను జరుపేసి యిస్తూండేవాడు కాని-దురదృష్ట వశాత్తూ 'రాముదీను'కు క్షయవ్యాధి సంప్రాప్తించింది. అది చేతబడిఅనీ, గాలిఅనీ వరకరాల కూటువైద్యం, భూతవైద్యం చేయించారు తరువాత రోగముదిరి పెత్తుకు కక్కుకుంటూ తీసుకుని తీసుకుని చప్రాసీ 'రాముదీను' తుదిశ్వాసకు పరితపించాడు రాముదీను చనిపోయే సమయానికి మున్నా తల్లి పసుపుల్ని ఇంట్లో విలువైన సామాగ్రినిఅమ్మేసి ఇంటిఖర్చుల్ని భరాయించవలసి వచ్చింది చప్రాసీ రాముదీను చనిపోయిన తరువాత తల్లి పీడ్కోలు తలకట్టు వచ్చింది

ఈ రైల్వే ఆఫీసులన్న గ్రామానికి సుదూరాన చప్రాసీ రాముదీను మిత్రులంతా చేరి ఒక చిన్న గుడిశను వేసి 'మున్నా' తల్లికి నిలువనీడను యేర్పాటుచేసి యిచ్చారు. ఆ తర్వాత మున్నా - యేమైందీ వాళ్ళు ఎట్లా జీవిస్తున్నదీ ఎవరూ కనుక్కోలేదు ఆ అభాగ్యురాలు తన దుఃఖపూరిత గాథను పరిచితులకు వెళ్ళబోసుకున్నప్పుడు శ్రోతల్లో సానుభూతితో విన్నవారు విన్నారు తరువాత యిదంతా పిచ్చి పొదక్రింద కట్టేసి విసుక్కోవటం ఆరంభించారు

ఎవరు విసుక్కున్నా ఎంతమంది పిచ్చిపొదక్రింద కట్టినా 'మున్నా' తల్లి గాఢవరంతో శ్రద్ధతో ప్రోత్సాహంతో విన్నాడు

(కథనం)



కోరాపుట్ తాలూకా బాలసంఘ కమిటీ సభ్యులు

సినిమా

సినీ నటుడు - జోగారావు మరణం

చలనచిత్ర రంగంలో సుందరమైనదిగా పేరొందిన ఆంధ్ర నటుడు శ్రీ తుండమూరి జోగారావు 1వ తేదీ పుర్వయం తొమ్మిదిన్నర గంటకు మద్రాస్ జనరల్ హాస్పిటల్‌లో చనిపోయారు ఆయన వయస్సు 55 సంవత్సరాలు క్షయ అనే అను మానరతో బాధపడుతూ ఆయన తుదిశ్వాస త్రిలో జేశారు

శ్రీ జోగారావు నటించిన మొదటి చిత్రం పావుకాదు. విజయా సంస్థలో చాలకాలం శాశ్వత నటుడుగా పని చేశాడు "ఏది నిజం"లో విలనటన ఉత్తమస్థాయి నందుకొన్నది

బిమల్‌రాయ్ పారోత్సవం

విజయవాడ విజయా టాకీసులో బిమల్ రాయ్ చిత్రపారోత్సవం ప్రేక్షకులకు చేస్తున్నారు

స్టాలిన్ వ్యక్తిపూజను ఖండిస్తూ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కొన్ని ఉదంతాలను బయట పెట్టడంతో, వాటిని ఆసరా చేసుకొని "స్టాలిన్ నేగాట" అనే పేరుతో ఒక చిత్రతీసి సోవియట్ సమాజంపై దుష్ప్రచారం చేయాలని హాలీవుడ్ సంకల్పించింది ఆశ్చర్యం ఏమిటంటే, హాలీవుడ్ ప్రొడ్యూసర్ చారిడ్ యుఫ్ జానక్ ఈ చిత్రనిర్మాణంలో సోవియట్ ప్రభుత్వ సహకారాన్ని అర్థించారట! ఇది అవమానకరమైన విషయం అని సోవియట్ ప్రభుత్వం జానక్ కోర్కెను నిరాకరించినట్లు తెలుస్తున్నది

అమెరికాలో "బూట్‌పాలిష్" చిత్రం

రాజ్‌కపూర్ నిర్మించిన "బూట్ పాలిష్" చిత్రాన్ని ఇప్పుడు లాస్ ఏంగిల్స్‌లో రెండవవారం చూపిస్తున్నారు దీనికి "ఒక్క పైసా" (అమెరికన్ నాణెం) అని నామకరణం చేశారు ఈ చిత్రం చాల శక్తివంతం గానూ, ఆకర్షణీయంగానూ వుందని, టీవీ జాజ్ అద్భుతంగా నటించిందని స్థానిక పత్రికలు రాశాయి

"ప్రపంచం"చిత్ర నిర్మాత కొత్త చిత్రం

ఇదివరలో పెద్ద హంగామాతో "ప్రపంచం" అనే చిత్రం తీసిన అంక ప్రొడ్యూసర్ మూనాస్ ఇపుడు "జీవసుందరి" అనే పేరుతో బిడు భాషలలో చిత్రం నిర్మిస్తున్నారు తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, సింహళ భాషలలో ఈ చిత్రం తయారవుతోంది బహిర్దశల తప్ప, ఆయా భాషలకు చెందిన నటీనటులే ఎన్నిక చేయబడ్డారు రోజుకు బదు పిస్టలు చేసుకొని ఈ చిత్రాన్ని శరవేగంగా షూటింగ్ చేస్తున్నారు తమిళచిత్రంలో ప్రసిద్ధ హాస్యనటుడు శివరావు తల్లి దర్శన మిస్తాడట.

ప్రకటన

ఇండస్ట్రీస్ అండ్ కామర్సు (ఆంధ్ర స్టేటు)

(విశాఖపట్టణం పాలిటెక్నిక్‌కు ప్రవేశములు, విశాఖపట్టణం)

1 విశాఖపట్టణం పాలిటెక్నిక్‌లో పెట్టబడిన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ యింజనీరింగు డిప్లొమా కోర్సులకు స్పెషల్ ఆఫీసరు, విశాఖపట్టణం పాలిటెక్నిక్, ఆఫీసు ఆఫ్ డైరక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, ఆంధ్రస్టేటు, 20 లిలీవర్ రోడ్డు, పోస్టుబాక్సు నె 681, సుమద్రా 4 వారిచే ఆగస్టు 20 వ తేదీ 5 గంటలవరకు దరఖాస్తులు అందుకొనబడును

2 అప్లికేషన్ ఫారములు స్పెషల్ ఆఫీసరువారిచ్చినుండి పొందవచ్చును ఒక్కొక్క అప్లికేషను ఫారము క్రింద అణాలు 8 (ఎనిమిది అణాలు మాత్రం) మనీయార్డరుద్వారానాని, కొక్కరూపమునగాని మద్రాసులోనున్న స్పెషల్ ఆఫీసుగారికి చెల్లించినచో పొందవచ్చును పోస్టులు ఆర్డర్లు, పోస్టలు స్టాంపులు అంగీకరింపబడవు

ప్రతి దరఖాస్తుతోను 9"×4" పొడవుగల కవరును జారి చిరునామాతో, పదకొండు అణాల విలువగల పోస్టల్ స్టాంపు అంటించి యుండి దానితోకూడ 0-8-0 ఎనిమిది అణాలు మనియార్డరు రశీదును పంపించవలెను

3. విద్యార్హతలు

డిప్లొమా కోర్సులకు -

1 సివిల్ యింజనీరింగు
2 ఎలక్ట్రికల్ యింజనీరింగు
3 మెకానికల్ యింజనీరింగు.

(a) ఎస్ ఎస్ ఎల్ సి ఫిజిక్సు, మాథమెటిక్సు లేక కెమిస్ట్రీ ఆప్షనల్ సబ్జెక్టులతో తీర్ణులై, యూనివర్సిటీ కోర్సులకు లేక పబ్లిక్ కర్వీసుకు అర్హత కలిగి యున్నవారై యుండవలెను

లేక

(b) ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసయియుండి ఎకడమిక్స్ కోర్సుగాని లేక ప్రీ-టెక్నలాజికల్ కోర్సు సెలక్టు జేసికొన్నవారై, యూనివర్సిటీ కోర్సులకు అర్హత కలిగి యుండవలెను

లేక

(c) ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసయి ఎకడమిక్ కోర్సులకు టైపర్ రైటెడ్ కోర్సుల స్కీము క్రింద యింజనీరింగు చేరిన ప్రీ టెక్నలాజికల్ కోర్సుగాని సెలక్టు జేసికొన్న వారై యూనివర్సిటీ కోర్సులకు అర్హత కలవారై యుండవలెను

4 వయస్సు (a) 1950 లో గాని అంతకు పూర్వంగాని ప్యాసయిన అభ్యర్థులకు.
(b) 1951 వ సంవత్సరము ప్యాసయిన అభ్యర్థులకు.
(c) 1952 లోగాని ఆ తరవాతగాని ప్యాసయిన అభ్యర్థులకు.

ఇంటర్ మీడియట్ పరీక్ష మాథమెటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ గ్రూపుతో ప్యాసయిన అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును

4 వయోపరిమితి

అభ్యర్థులకు వయస్సు 1-7-56 నాటికి 15 సం॥లకు మించిన్నీ 21 సం॥లు దాటకుండాను వుండవలెను

షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు మరియు యితర వెనుకబడిన తరగతికి చెందిన దరఖాస్తుదారులకు వారి గరిష్ఠ వయోపరిమితి 1 సంవత్సరము వరకును సడలింపబడును

డైరక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, (ఆంధ్ర)

చిన్నారిలోకం

చిన్నకథ

"చప్రాసి!"

శ్రీ పురాణం

(గత సంచికతరువాయి)

వాడికి ఎంతో కోపం, వచ్చింది ఈ అక్కడ మనుషులు తా ఎల్లా ఎవరి మీద వెళ్లుచ్చుకోవాలో, వాడికి సుష్టంగా తెలియటంలేదు. వాడి ఘాతీకేసి చూసుకుంటూ వాడి తండ్రి సంప్రాప్తించిన దుస్తుల మూటను చంకనుబెట్టుకున్నాడు. తల్లి పనిలో కాళ్లింది - వాడు రైలుకట్టపై పుచ్చుకుని పశ్చిమంగా ఎండలో మిట మిటలాడేవేళ పెద్దపెద్ద తుంగల్ని వేసుకుంటూ 'వాడి పుట్టుపూర్వోత్తరాల్ని చూడటం చేసుకుంటూ స్టేషనుకు పోతున్నాడు. 'మున్నా'ల్ని నిండా పన్నెండేళ్ళవేళ అదికాస్తా ధగ్గున మండిపోతున్నాయి. గాలి జోరుగా వీస్తుంది. కెరగుతున్నట్టు ఉన్నాయి. పెద్దపెద్ద మర్రిచెట్లు - చేయి కనపడ్డంలేదు. నోర్లు దవడపడిపోయి ఆయాసపడిపోతున్నాయి. గాలి జోరుగా వీస్తుంది. ఇంట్లో పోట్టెలు తిని బయటి దేరవలసింది 'మున్నా' తల్లితో జగడ మాడాడు. ఇంట్లోతిని కూర్చుంటే తనుఎంతో కాలంచేతుల్ని విదుచుకోలేనని తల్లి పేరుకుంది. 'మున్నా' స్పష్టంగా చెప్పాడు. పట్టం పిల్చి నవుఖరీ అడిగినట్టనని తల్లి పిచ్చాడం చేసింది. నవుఖరీ అడగ్గానికి కడుపునిండా పెడుతూ వుండే బొచ్చన మున్నా 'తల్లి నచ్చచెప్పింది' బస్టికి పోల్లి యోచనలోనుండే కలే తండ్రికున్న తన సొదతెప్పి తుంగోమనుకు కరిగి పిల్లజాడ్డి దగ్గర అట్టెట్టుకుని తరిడి పెట్టి బట్టలుకట్టి - రయంటిపోతే పనుకున్నాడు. ఆ పనిపోయాక పుర్యాగం చేయించి పేష్టురనే 'మున్నా' అనుకున్నాడు చప్రాసీ రాబుదీను కొడుకునుకాబట్టి ఎవరూ వినిపించుకోలేదు.

'మున్నా', మున్నాతల్లి - 'రాబుదీను' ప్రేతాత్మకలని కట్టుకున్న ఆశాకార్యం పొక్కపాడి మూలపుట్టంగా కూలి జారవయింది.

'మున్నా రోడ్డుమీదనుంచి లేచి జోర్కుపోయిన ముఖం నెత్తురు కారుతున్న బుజాల మీద మోకాటిచిప్పల్తో - బజారువైపు నడక సాగించాడు. ఓపూల ఆకలి మరోవైపు అవమానం అన్నింటికిమించి శ్రీధర వాడిలో పెనవేసుకున్నాయి.

ఆ కోపం యిప్పుడున్న 'ఆఫీసుల మీద కాదు చప్రాసి నవుఖరీచేసిన తన తండ్రిమీద - చప్రాసీ నవుఖరీవై మోజు కలిగించిన తన తల్లిమీద తన తప్పుంతా తనవంశానికి - తన పెద్దలకి 'మున్నా' పడుతూ లేస్తూపాయంత్రం బజారునిండా మనుష్యుల కలకలలాడే వేళ తూము గట్టుపద్దచేరి ఆలోచిస్తూ నిలబడ్డాడు తలనిండా బొప్పికట్టింది గడ్డం చితికి నెత్తుట గడ్డ కట్టింది వాడికి పూర్తిగా జ్ఞానోదయమైంది

ఒక పోయబు తుర్రవాడు గల్లీ లుంగీ వేసుకున్న పూటు ఫాయిస్తూ వస్తున్నాడు వాడి వెనకాతల చాలా మంది పిల్లలుకేక గుంపులు గుంపులుగా పరిహాసంతో వెంబడిస్తున్నారు. ఆ పోయబు బుజాన ఒక పెద్దకర్రవుంది దానినిండా చిల్లులకు పుడకలు తగిలించి వున్నాయి. ఆ పుడకలకు రంగు కాగితాలతో కట్టిన చప్రాసీ జీర్ణపటా జాతరగా తిరుగుతున్నాయి. యింకా వాడి నీపున పంచీనిండా బూరాలు యీలలు ఎన్నో వున్నాయి. రబ్బరు బెలూన్లు పూడి పిల్లలకు ఆస్కుతున్నాడు

'మున్నా' వాడివెంట పడ్డాడు 'రాబుదీను' భార్య - గుడిశలోకి వచ్చి చూసింది కొట్టి, నీళ్ళు ఎక్కడ పెట్టివస్తు ఉక్కడే వున్నాయి 'మున్నా - మున్నా' అని ఎలుగెత్తి కేకలుపెట్టింది అపరాన్నమైంది వాడ లేదు ఏడ్చింది వలలుగురితో పోయి మొత్తుకుంది, బస్తీనుంచి తప్పినవార్లు మూళాయన్నారు 'రాబుదీను' భార్య యేడుపూ బస్తీ అంతా తిరిగి 'మున్నా'ను పట్టుకుంది

'మున్నా' సాయంత్రం యింటిదగ్గర కథగుర్రాగితాల్తో చిలక్కి తిత్తింపి అంటిస్తున్నాడు వాడి ముఖానికి గడ్డానికి గల గాయాలకు పట్టీలు కట్టి వున్నాయి 'ఇదేమిటి నా తండ్రి అని మున్నా తల్లి కలకలలాడింది 'మున్నా' బట్టలమూటను తెచ్చియిస్తూ 'యిది పట్టుకుపొమ్మని కచ్చితంగా చెప్పేశాడు 'ఇక్కడి మిటిది వీళ్ళ ప్రాణం ఇతో సమానం గదా-నా 'మున్నా', నా తండ్రి! యింటికి రావూ?' అని బ్రతిమాలింది

'మున్నా' కీచిగా నిలబడ్డాడు

'అమ్మా-నేను చప్రాసీ 'రాబుదీను కొడుకునుగాను చూశావా? ఈ చేతుల్తో కత్తిర పట్టుకుని రంగుకాగితాల్ని కత్తిరించానంటే, బుడగల్ని వూది అమ్ముకుంటూ తిరిగానంటే, రోజుకు దో పెనుడబ్బుల్ని తెచ్చి నీ కళ్ళో పోస్తాను చప్రాసీపని నాకక్కర్లేదు

మున్నాతల్లికి ఆ మాటలు అర్థం కాలేదు సాయబు చిరునవ్వుతో మున్నాతల్లిని పరామర్శించాడు స్వచ్ఛంధ వృత్తిమీద వచ్చేకూడుకాకు కావాలి కానిక బ్రతుకు జాకక్కర్లేదని మున్నా స్పష్టం చేశాడు

తరువాత బుడగల్తో- బూరాను రకరకాలుగా పలికిస్తూ, పెంట గుంపులు గుంపులుగా పిల్లలుఆడుతూపాడుతూ కెంబడిచగా 'మున్నా' బజారులో ప్రతివీధిలోనూ ప్రతిగుమ్మంముంగిటా నిలబడి ఫ్లూటు వాయించడం చాలా మందికి తెలుసు ఆ గానమాధుర్యాన్ని చూసి మోసపడి ఆ బూరాలు కొన్న పిల్లలకు ఆ వాద్యం అంత సులువుగా పట్టుబడనప్పటికీ, అందులోని అంతర్యం ఆస్వాతంత్ర్య పిపాస - స్వచ్ఛంద వృత్తిమీదుంటే ఆ కాంక్షా ఎవ్వరూ పోల్చలేరు

'మున్నా' తల్లి మాత్రం కొడ్లో పండించిన మిరపకాయలు, తోట కూర, కరివేపాకు, కంపల్లో నింపుకుని యింటింటిముంగిటా ఆగి, వాడి కళ్ళు యిచ్చి చెమటతో తడిసిన జాకను తిప్పి తెక్కచూచుకుంటూ వుంటుంది

రాత్రిళ్ళు మాత్రం 'మున్నా' డోలకు కొకదానిని మెడకు చుట్టుకుంటాడు కక్కిముంచుమీద తల్లి కూర్చుని చీపిన బట్టలకు చిరిగిన దుస్తులకు గ్రుడ్డిదీపం వెలుగులో మాసికల్ని కట్టుకూడుగా- క్రావ్యంగా డోలకు దరువులు పడ్తూండగా

'ఛోటీపీ ఝోపిడియాసేం
రాకు ఆయేంగే తేరేక్యాకు
ఆయేంగే
ఘనక్యాకు ఆయేంగే'

అని మనోహరంగా పాడుతూ నృత్యంచేస్తూంటాడు

అప్పుడు వీచే వాయువులు కూడా ఆ స్వచ్ఛంద గీతికలకు డోలకు దరువులకు తలబూస్తున్నట్లుగా వుంటాయి చెట్లుఆకులు పైకం కలగలా ఆనందంతో చప్పట్లు కొడ్తాయి

ముదిలోకం — చిత్రకారుడు కె జి ధర్

చిలుక - పిచుక - కోయిల

చిలుకమ్మ - చిలుకమ్మ
పలుకవేమమ్మ!
పలుకుతే నీ సొగసు
పోదుతేవమ్మ!!
నీ పొందు గోరిమే
మొచ్చినామమ్మ!
నీ విందుకై కదలి
వచ్చినామమ్మ!!
చిలుకమ్మ చిలుకమ్మ
చెప్పెదా వినుమమ్మ!
చేరవచ్చిన కథను
చేరి వినుమమ్మ!!
చిపురు కూమిడి కొమ్మ
నీ నిలయమమ్మ!
ఆ నిలయమే మాకు
ఓ స్వర్గమమ్మ!!
ఆ స్వర్గమున వున్న
అందనీ ఒక పండు!
ఆ పండు నాడెమా
దోచెనో ఒక గండు!
గున్న మామిడి నిండ
గుత్తులూ నిండుండ
అందుదాగిన పండు
అందుకొనను ఈ రండ!!
అట్టి నాడెను విద్య
పెట్టి పుట్టాఖమ్మ!
అట్టి విద్యల నంద
ఎట్టు చేయాలమ్మ!
దాచివుంచక నీ విద్య
దానమిచ్చావంటే! నా
దానవని విన్ను-లో
కాన బొగడుదుము!!
అనిన మాటలువిన్న
ఆకొమ్మ చిలుకమ్మ
అన్నదిట్టులు-"మహా
పుణ్యమని తలజన్మ"
ఆ ఘనతకే నాకు
"రామ" బిరుదొచ్చింది!
రాముడిచ్చిన బిరుదు
ఆ ఘనత కేనంచు!!
ఎర్రన్ని ఆముక్కు-
వర్రరూపున పెట్టి!
కర్రలా ఎచటికో
తుర్రుమన్నాది!!
* * *
పిచుకమ్మ-పిచుకమ్మ
పలుకరావమ్మ!
పిలుపులే వినలేద
పలుకవేమమ్మ!!
విలువగల గూటిలో
కలుకులే లమ్మా!
మిణుగురుల మెరుపులో
కునుకులేలమ్మా!!
నీయింట మింటివత
నేయిరుట లేనట్టు
మెరుపు దీపపుశోభ
మెరయు నీయింట!
నీవుండు ఆగూడు
గాలిలో జోగాడు!
శిల్పిలో మొనగాడు
కాంతిలో పారాడు!
ఆ నేత పనితనము
ఆ శిల్పితనము!
మిణుగురుల పట్టేటి
మేటి నీపనితనము!!
చూసివచ్చాఖమ్మ
చూడవే పిచుకమ్మ!
చేర్చి ఆ పనితనము
నేర్పవే పిచుకమ్మ!
అన్న మాటలు విన్నదా
మిన్న పిచుకమ్మ!
అంతలోనే తుర్రుమనె
వింత పిచుకమ్మ!!
* * *
కోయిలా - కోయిలా
గొంతెత్తి పాడుదువు!
కటిక గుండెల్లోన
కరుణనే నింపుదువు!!
మూగ పోయిన కోర్కె-
మనసుల్లో నింపుదువు -
దెసిగిపోయిన చెండ్ల
చిగురింపు చేద్దువే!!
చిగురు కొమ్మల్లోన
చిగురు తింటూ నీవు
చిన్నారి కొమ్మలకు
చీడీలు కడుదువే!!
నీపాట వింటూనె
నేలోకములో ప్రజలు!
హాయిగా విహరింతురే!
కూయగా- నిదురింతురే!!
అట్టి నీ గొంతునకు
సరిగమలు చెప్పినా
సర్వజ్ఞ త్వేడో?
సంగీత గురువెవడె?
అగుపువు సంగీత
ఆ ఆలు నాకునూ
చెప్పంగ వస్తావుకే!
గొప్పగా చేస్తావుకే!!"
అనిన మాటలువిన్న
ఆ కోకిలమ్మా!
అది ఒకటి నాఘనత
అది సున్న-కాకినే!!
అంటునే ఎటులో
ఎగిరిపోయిందీ!
అవిద్య నాసొత్తనీ
చెప్పి పోయిందీ!!!

"ఎల్లోరా"

తేయాకు తోటలు

ఇండియాలో తేయాకు తోటల విస్తీర్ణం 1952-53 లో 7,87,873 ఎకరాలనుండి 1954-55 లో 9,89,471 ఎకరాలకు పెరిగింది

(భారత ప్రభుత్వ సమాచారశాఖ సౌజన్యంతో)

పుస్తక సమీక్ష

వ్యాసావళి

విస్సా అప్పారావుగారు
గుంటూరు, వెల రు 2-8-0.

శ్రీ అప్పారావుగారు తెలుగు పత్రికలలో వివిధ సందర్భములపై వ్రాసిన వ్యాసాలు, చేసిన రేడియో ప్రసంగాలు ఈ గ్రంథంలో ప్రచురించబడినవి

పరిణామవాదం, రాడార్, రామన్ ఎఫెక్టు, విశ్వకిల్పం మొదలైన విజ్ఞాన శాస్త్రవ్యాసాలు, క్షేత్రయ్య, త్యాగరాజస్వామి, కూచిపూడి నాట్యకళ - మొదలైన కళల కళలకు సంబంధించిన వ్యాసాలు, సత్యాన్వేషణ, ఉన్నత విద్యాలక్ష్యము మొదలైన సాధారణ వ్యాసాలు ఇందులో ఉన్నవి

విజ్ఞానశాస్త్రవ్యాసాలు అతిసంత సుబోధకంగాలేవు. శాస్త్రాలు, కాలేజీ విద్యలేని సామాన్య పాఠకులకి విశ్వ విజ్ఞాన రహస్యాలను బోధించుటలో ఇవి ఎంతవరకు ఉపయోగిస్తాయో ఆనుమానాస్పదం. ధీర్ఘశాలల కళాశాలలలో విజ్ఞానశాస్త్రాన్ని బోధించి అనుభవం గడించిన శ్రీ అప్పారావుగారి లాంటివారు ప్రయత్నిస్తే మరింత సులభంగా వ్రాయటం సాధ్యమౌతుంది.

కళల కళల సంబంధించిన వ్యాసాలు సుబోధకంగాను, పాఠకులకు ఆసక్తిని, విషయ పరిజ్ఞానాన్ని కలిగిస్తూ వేగిగా సూచిస్తాయి క్షేత్రయ్య పదాల సేకరణలో అప్పారావుగారుచేసిన ప్రత్యేక కృషి ఆంధ్ర పాఠక లోకానికి తెలియనిది కాదు.

ఆధునిక విజ్ఞానశాస్త్రం చిట్టి చివరకు ఆత్మవాదంలోకి త్రోవ తీస్తుందని శ్రీ అప్పారావుగారి భావం విజ్ఞానశాస్త్రానికి, ఆత్మవాదానికి ఏదో విధంగా ముడి పెట్టాలనే తత్వమే ప్రధానమైనందువలనో, విషయ వివరణలో శైలిలో లోపించిందా అనిపిస్తుంది

కాని ఇంతకంటె విమర్శనీయమైన విషయం మరొకటి ఉంది పాడీశాస్త్రం ఒక విజ్ఞానశాస్త్రమని దానిని ఆ దృష్టితో అధ్యయనం చేయాలని ఎంతో దీర్ఘంగా ఒక వ్యాసంలో చర్చించారు మూఢ నమ్మకాలకు, విజ్ఞానపు మంకుతనకు కట్టే ప్రయత్నం ఏమాత్రం సమర్థనీయం కాదు

—బలరామమూర్తి

స్వీకారం

అరణశాస్త్రము

(ద్వితీయ భాగం)
ఆంగసామాన్యశాస్త్రం వెల రు 1
రచన
శ్రీ ముదునూరి చిట్టిబాబుపంతులు
ప్రతులకు శ్రీ ము చిట్టిబాబు పంతులు, సరస్వతీభవనం, రామచంద్రపురం, తూ గో. జిల్లా

* * *

విందుకు వేళ్లిన విమల

(డిటెక్టివు నవల)
రచన: శ్రీ చెంబోరావు
వెల రు 1-8-0
ప్రతులకు
కుబేరా ఎంటర్ప్రైజెస్
లిమిటెడ్, కుబేరాబిల్డింగ్స్,
21 కృష్ణంరాజువీధి, మద్రాసు 1.

* * *

మనవిక్యత గ్రామఆరోగ్యము

రచన: తెనుగుపాదం
శ్రీ వినోబా శ్రీ లవణం
వెల. మూడ రూ లు

* * *

వర్తకులకు పిటుపు

రచన తెనుగుపాదం
శ్రీ వినోబా శ్రీ లవణం
వెల రు 0-8-0
ఈ రెండు పుస్తకాలకూ
శ్వేదయ సాహిత్య ప్రచారసమితి
భూదానయజ్ఞకేంద్రం,
హైదరాబాద్ - 1.

* * *

వినోబా జీవితం

రచన శ్రీ లవణం
వెల రు 0-8-0
పవిత్ర సన్నివేశములు
రచన: మృదుల మహాంధకారా,
అనువాదం: శ్రీ సంతపురి వీరరాఘవరావు
వెల ఎనిమిది అణాలు
ఈ రెండు పుస్తకాలకూ
భూదానసాహిత్య ప్రచారసమితి
హైదరాబాదు

* * *

తెల్లభూతం

మొదటి దెయ్యి
రెండూ డిటెక్టివు నవలలు
రచన శ్రీ ముక్కామల
వెల ఒక్కొక్కటి 8 అణాలు
ప్రతులకు ఆంధ్రరత్న బుక్ డిపో
కైకాలి,

* * *

చదువు [ఏకాంకిక]

రచన కంఠశ్రీ
వెల రు 0-8-0
ప్రతులకు అరుణ సాహితి
కొత్తపూడి, (తపాలా) పల్లపల్లి,
కృష్ణాజిల్లా

పథేర్ పాంచాలి

శ్రీ విభూతి భూషణ బెనర్జీ బెంగాలీలో రచించిన నవల ఆధారం చేసుకొని శ్రీ సత్యజిత్ రాయ్ దర్శకత్వాన నిర్మించిన చిత్రం "పథేర్ పాంచాలి" ఈ చిత్రం భారతీయ ప్రముఖ పత్రికల ప్రజల ఆదరాన్ని పొందడమేగాక అంతర్జాతీయ విఖ్యాతిని కూడా ఆర్జించుకొన్నది కేన్స్‌లో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో కూడా ప్రథమ బహుమతి పొందింది

బెంగాలీ మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబ దీనగాథను ప్రతిబింబించే ఈ చిత్రంలో వాస్తవికత ఉట్టిపడుతూ వుంది ఎక్కడా కృత్రిమత్వంవుండదు కృతకమైన వేషభాషలు ఎక్కడా వుండవు మన పల్లెటూళ్లలో, వాతావరణం అతిసహజంగా చిత్రించడంలో ఛాయాచిత్ర గ్రాహకులు కూడ ఎంతో నేర్పు చూపారు సినిమా పారిశ్రామిక రంగంలో మేధావులుగా నిర్మాతలు ఏర్పరచుకొనే కొన్ని సంస్థలకి సుకళ్ళను ప్రదర్శనం గొట్టి విస్తరం సృష్టించాడు సత్యజిత్ రాయ్ ఎనభైఏండ్ల వృద్ధ మాతే ముదలు ఆరుఏండ్ల అపూబారకు ఈ చిత్రంలో అత్యద్భుతంగా నటించారు ఈ చిత్రాన్ని ఆంధ్రలో కానికి పరిచయం చేస్తున్న బాలల చలనచిత్రోత్సవ సంఘంవారూ, విజయవాడ విజయా టాకీస్ వారూ అభినందనీయులు

కథ

బెంగాళాలోని మారుమూలగ్రామం నిచ్చెంపడ్డ అ పూళ్లో పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన చిత్రం పథేర్ పాంచాలి హరిహరరాయ్ కవి, పండితుడు, కలలుగనుచు పెళ్లయిన కతేళ్లవరకు దేశదేశాలు తిరిగి తర్వాత కాపురం పెట్టాడు అతని భార్య సర్వజయ కూతురు దుర్గ కొడుకు అపూ జీవితంలో వాస్తవ పరిస్థితులను గ్రహించని హరిహరుని మూలంగా ఆకుటుంబం నిత్యదారిద్ర్యంలో మునిగి వుంటు కాని సర్వజయ వాస్తవస్థితి గ్రహించిన ఇల్లాలు నిత్యం కాపురం ఎలా గట్టెక్కించాలా అని బాధపడి పోతూ దుర్గ పాధ్వి

కాని పిల్లకి కేంపట్టదు వారి ఆటలేమో, పాటలేమో దుర్గ ఎప్పుడూ తోటల్లో తిరుగుతూ, పక్షు ఏరుకుంటూ, దొంగిలిస్తూ తిరుగుతుంటుంది అపూ ఎప్పుడూ ఊహాలోకంలో వుంటాడు ప్రకృతిలోని ప్రతిదీ అతనికి వింతయే అతనంటే తల్లికీ, అక్కకూ గారాబం వీరింట్లో ఒక ముసలిది వుంది ఆమె అప్పుడప్పుడూ సర్వజయతో పోట్లాడుతూ వుంటుంది కాని దుర్గకు ఆ ముసలమ్మ అంటే అత్యంత ప్రీతి

హరిహరుడు ఖజానాశాఖలో తన కొత్త ఉద్యోగం గురించి భార్యకు చెబుతాడు తమ భవిష్యత్తును గురించి ఎన్నో కథలు చెపుతాడు ఇల్లు రిపేరు చేస్తానని, దుర్గకు చక్కని చూస్తానని, అపూను స్కూలు కు పంపుతానని, తాను ఒక మంచి కాళ్యమో, నాటకమో వ్రాస్తానని అంటాడు

ఆరేళ్లు గడుస్తాయి కాని ఈ కలలలో ఏ ఒక్కటీ నిజంకాదు హరిహర కుటుంబం పరిస్థితి అలాగే వుండిపోతుంది

ఒకరోజున సర్వజయతో ముసలిది పోట్లాడి బయటికి వెళుతుంది ఈలోగా పిల్లలు సంతకూ, నాటకానికి వెళతారు పోట్లాడు కొట్టాడు కాని అల్లా రాత్రిపడిపోతారు ముసలిది తిరిగి ఇంటికి వస్తుంది తాను అక్కడ చనిపోవాలని ఉందనీ, ఇంట్లోకి రానీయవలసిందనీ కోరుతుంది. కాని సర్వజయ ఆమె మాటలు నమ్మక ఇంట్లోకి రానివ్వదు తోటలో ఒకమూల చనిపోయి వుండటం పిల్లలు చూస్తారు.

ఉపదేశమిస్తానని ఎవరో హరిహరునిపిలుస్తారు దానిద్వారా ధనంతో ఏమేమో చేయాలని అతడు కలలు కంటున్నాడు అందుకోసం ఇంటికుండి బయలు దేరతాడు కాని ఈ ఉత్సవం జాయిదా పడిందనీ, తాను తనధనం సంపాదించేవరకు తిరిగిరానని వ్రాస్తాడు

నాలుగు, సెలలు గడుస్తాయి తల్లి దారిద్ర్యంతో పోరాడుతూ వుంటుంది ఇంతలో తగిన ధనం సంపాదించి ఇంటికి వస్తున్నానని హరిహరుడు లేఖ వ్రాస్తాడు

హరిహరుడు ఇంటికివస్తాడు కాని దుర్గ చనిపోయింది

హరిహరుడు తన కుటుంబంతో తన ప్రాచీన గృహాన్ని విడిచి కాశికి బయలుదేరిపోతాడు

జి రాఫీ



చిత్రకారుడు శ్రీ వి పి శర్మ

An Important Classic of Scientific Socialism



THE POVERTY OF PHILOSOPHY

An important classic of scientific socialism The Poverty of Philosophy' was Marx s lashing reply to Proudhon s pretentious volume Philosophy of Poverty Marx further develops here the basic features of his historical and economic outlook

Price As 0-15-0
Postage Extra

Available with
Visalaandhra Publishing House, Vijayawada 2
Peoples' Book House, Hyderabad (Dn)

V/O MEZDUNARODNAYA KNIGA, Moscow 200, U.S.S.R.